# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 265, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -23 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## హైటెక్ సిటీలోని కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని రేవంత్ రెడ్డిని కోరిన హెచ్‌సీఎల్ టెక్ సీఈవో



- దావోస్‌లో రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో భేటీ
- హైటెక్ సిటీలో కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తోన్న హెచ్‌సీఎల్ టెక్
- ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను కోరిన గ్లోబల్ సీఈవో

# ఏఐ హబ్ గా ఏపీ : ప్రపంచ వేదికపై మంత్రి లోకేష్

- దావోస్ కుర్ పార్కు విలేజ్ లో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేష్
- 2047 నాటికి 95% నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని తయారు చేయాలనే లక్ష్యం
- తాజా అధ్యయనాల ప్రకారం వెయ్యికి పైగా ఉద్యోగులున్న 42% సంస్థలు తమ రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధస్సు ను ఉపయోగిస్తున్నా
- ఏఐ వినియోగంలో భారతదేశం (59%), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (58%), సింగపూర్ (53%) అగ్రస్థానంలో ఉన్నా
- మానవ వనరులను తయారు చేయడం, కార్పొరేట్ అవసరాలను తీర్చడంపై దృష్టి సారిస్తున్నా
- నిరంతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టాలెంట్ హబ్‌గా మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది

**భారత ప్రభుత్వం 'స్వయం' పేరుతో ప్రపంచంలోనే అతిపెద్ద మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను నిర్వహిస్తోంది**




అమరావతి : ప్రపంచ ఆర్థిక వేదిక విద్యారంగ గవర్నర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కీలక ప్రసంగం చేశారు. వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యా విధానంలో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## వేద విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాం : చంద్రబాబు



అమరావతి : కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. హంపీకి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న వేద విద్యార్థుల అకాల మరణంతో తీవ్ర శోకంలో ఉన్న వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని ట్విటర్‌లో పేర్కొన్నారు. కర్ణాటక రోడ్డు ప్రమాదంలో మిగతా..2లో

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ... వి.ప్రకాశ్‌ను ప్రశ్నించిన కమిషన్



- కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- 101వ సాక్షిగా ప్రకాశ్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన కమిషన్
- తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరంకు సైట్ మార్పుపై కమిషన్ ప్రశ్నించిందన్న ప్రకాశ్

# మెగా పెట్టుబడులు

**మేఘా ఇంజినీరింగ్ కంపెనీ,రాష్ట్ర ప్రభుత్వం మధ్య మూడు కీలక ఒప్పందాలు**

- రూ.15వేల కోట్ల పెట్టుబడులు మెగావాట్ల
- పంప్డ్ స్టోరేజ్ కోసం రూ.11 వేల కోట్లు పెట్టుబడులు బ్యాటరీ
- ఎనర్జీ స్టోరేజ్ కోసం రూ.3 వేల కోట్లు అనంతగిరిలో
- ప్రపంచస్థాయి ఎర్జీ వెల్నెస్ రిస్టార్ట్ ఏర్పాటు కోసం రూ.వెయ్యి కోట్లు



హైదరాబాద్: మేఘా ఇంజినీరింగ్ (ఎంఇఐఎల్) కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 2,160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటుకు పరస్పర అవగాహన ఒప్పం దం (ఎంఒయు)పై సంతకాలు చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు లో మిగతా..2లో

## 'బేటీ బచావో, బేటీ పఢావో' పథకానికి పదేళ్లు పూర్తి...




న్యూఢిల్లీ, : ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, మిగతా..2లో

## చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు... రేవంత్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు



- రేషన్ కార్డు కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలన్న హరీశ్
- రేవంత్ కు దమ్మంటే గ్రామసభలకు రావాలని సవాల్
- చెప్పిన విధంగానే చంద్రబాబు పెన్షన్ పెంచారని వ్యాఖ్య

హైదరాబాద్ : రేషన్ కార్డుల కోసం ఏడాది క్రితం దరఖాస్తు ఇస్తే ఇంతవరకు దిక్కు లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.

## అంతరిక్షం నుంచి మహాకుంభ మేళా.. ఫొటోలు విడుదల చేసిన ఇస్రో




న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం మిగతా..2లో

## ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్.. వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!




న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది.

## డిప్యూటీ సీఎం పదవిపై నారా లోకేశ్ తొలి స్పందన!



- లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ టీడీపీలో డిమాండ్లు
- మంత్రిగా తనకు చేతినిండా పని ఉందన్న లోకేశ్
- చంద్రబాబు పెట్టిన టార్గెట్లపై ఫోకస్ చేశానని వెల్లడి

## ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు పవన్ కళ్యాణ్ తీపికబురు..

**ఆ శాఖలో ఉద్యోగుల ప్రమోషన్లకు గ్రీన్ సిగ్నల్**

- కీలక ఆదేశాలు, ఆ రూల్ కూడా మార్చారు
- ఏపీ పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగుల ప్రమోషన్లు
- కీలక ఆదేశాలు జారీ చేసిన డిప్యూటీ సీఎం పవన్
- ఉద్యోగ సంఘాల నేతలతో కీలకమైన సమావేశం
- డీపీసీకి సంబంధించి కూడా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.



అమరావతి : : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ శాఖలో ఉద్యోగుల ప్రమోషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ ప్రక్రియను ప్రారంభించే పనిలో ఉన్నారు.

## ఏడు పాయింట్లతో ఆప్, మేనిఫెస్టో.. బీజేపీని ఇరుకునపెట్టేలా కీలక డిమాండ్లు




ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు త్రిముఖ పోటీ నెలకొంటోంది. అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే మిగతా..2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
గురువారం - 23 - జనవరి - 2025

# వేద విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాం : చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

కర్నూలు జిల్లా వాసుల మృతి పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కర్ణాటక జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బుధవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏపీకి చెందిన విద్యార్థులతో పాటు నలుగురు దుర్మరణం చెందారు. మృతులను మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన వారిగా గుర్తించారు. విద్యార్థులు వాహనంలో కర్ణాటక హంపీ క్షేత్రంలోని నరహరి తీర్థుల ఆరాధన కోసం తుఫాను వాహనంలో బయలుదేరి వెళ్లారు. మంత్రాలయం నుంచి మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్లగా.. ఉత్తరకన్న జిల్లాలో సింధనూరు వద్ద ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో 14 మంది విద్యార్థులు ఉన్నారు. ఘటనలో వాహనం డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు విద్యార్థులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో డ్రైవర్ శివ, విద్యార్థులు అభిలాష, హైవదన, సుజేంద్ర, ఉన్నారు.

# హైటెక్ సిటీలోని కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని రేవంత్ రెడ్డిని కోరిన హెచ్‌సీఎల్ టెక్ సీఈవో

న్యూఢిల్లీ : హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో నిర్మిస్తోన్న తమ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ విజయ్ కుమార్ కోరారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎంతో ఆయన భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు పాల్గొన్నారు. హైటెక్ సిటీలో 3.2 లక్షల చదరపు అడుగుల్లో హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్‌ను నిర్వహిస్తోంది. ఈ కొత్త క్యాంపస్ నిర్మాణంతో 5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను వారు కోరారు. తెలంగాణలో హెచ్‌సీఎల్ టెక్ సంస్థ తన సేవలను విస్తరించడాన్ని సీఎం స్వాగతించారు.

తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి

హైదరాబాద్‌లో రూ.10 వేల కోట్ల భారీ పెట్టుబడికి 'కంట్రోల్ ఎస్' ముందుకు వచ్చింది. 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదిరింది. దీంతో తెలంగాణలో 3,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశముంది. మంత్రి శ్రీధర్ బాబు, 'కంట్రోల్ ఎస్' సీఈవో శ్రీధర్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ డేటా సెంటర్ రాష్ట్రంలో మరో మైలురాయి కానుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ... వి.ప్రకాశ్‌ను ప్రశ్నించిన కమిషన్

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ హాజరయ్యారు. కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై కమిషన్ ఆయనను ప్రశ్నించింది. విచారణ అనంతరం వి.ప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో 101వ సాక్షిగా తన స్టేట్‌మెంట్‌ను కమిషన్ రికార్డ్ చేసుకుందన్నారు. తన వద్ద సమాచారం ఉందని గతంలో తానూ కమిషన్‌కు ఓ స్టేట్‌మెంట్, ఓ నోట్ సమర్పించానన్నారు. వాటి ఆధారంగా కమిషన్ తనను క్రాస్ ఎగ్జామిన్ చేసిందన్నారు. వీటిలో కొన్ని అంశాలపై తన వివరణ తీసుకున్నారని తెలిపారు. తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరంకు సైట్‌ను ఎందుకు మార్చవలసి వచ్చింది? దానిని సమర్థిస్తున్నారా? అంటూ పలు ప్రశ్నలు వేసినట్లు చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని, బ్యారేజీ ఎత్తును తగ్గించాలని మహారాష్ట్ర అభ్యంతరం తెలిపిందని వెల్లడించారు. అందుకే మార్చినట్లు చెప్పారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా? అని కమిషన్ ప్రశ్నించిందని, కానీ రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ఆయన తెలిపారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫార్సులను నాటి ప్రభుత్వం గౌరవించినట్లు చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని కాళేశ్వరంను నిర్మించినట్లు చెప్పారు. తాము రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా పనిచేస్తామన్నారు.

# చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు... రేవంత్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు

మొదటి పేజి తరువాయి

దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డు కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రశ్నించారు. ఏపీలో గెలిచిన వెంటనే పెన్షన్ పెంచుతానని చెప్పిన చంద్రబాబు... చెప్పిన విధంగానే పెన్షన్ ను పెంచారని కితాబిచ్చారు. రేవంత్ మాత్రం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. అందరికీ పరమాన్నం పెడతామని ఎన్నికల సమయంలో చెప్పారని... ఇప్పుడు పంగనామాలు పెడుతున్నారని దుయ్యబట్టారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... అదే పరంపర కొనసాగిస్తోందని చెప్పారు. సిద్దిపేట పట్టణంలోని చెర్లపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రైతులకు రుణమాఫీ అయిందని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో చెబుతున్నారని... "దమ్ముంటే ఇక్కడకు రా చూపెడతా"అని సవాల్ విసిరారు. రుణమాఫీ సగం కూడా చేయలేదని మండిపడ్డారు. పాక్షికంగా రుణమాఫీ చేస్తున్నారని విమర్శించారు. పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహిస్తున్నారని అన్నారు. రేవంత్ కు దమ్ముంటే గ్రామసభలకు రావాలని ఛాలెంజ్ చేశారు. రైతుబంధు ఎప్పుడు వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామసభల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని హరీశ్ విమర్శించారు. ఏడాదిలోనే రేవంత్ వ్యతిరేకతను మూటకట్టుకున్నారని అన్నారు.

# డిప్యూటీ సీఎం పదవిపై నారా లోకేశ్ తొలి స్పందన!

అమరావతి : మంత్రి నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలంటూ వరుసబెట్టి టీడీపీ నేతలు డిమాండ్ చేయడంతో... ఈ అంశం జనసేనలో ప్రకంపనలు పుట్టించింది. ఈ అంశం వివాదాస్పదం కావడంతో టీడీపీ అధిష్ఠానం కన్నెర్ర చేసింది. ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ కేడర్ కు ఆదేశాలు జారీ చేసింది. జనసేన కూడా తమ పార్టీ నేతలు, కార్యకర్తలెవరూ ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశించింది. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించినా, పార్టీ లైన్ దాటినా చర్యలు తప్పవని హెచ్చరించింది.మరోవైపు దావుస్ పర్యటనలో నారా లోకేశ్ బిజీబిజీగా ఉన్నారు. ఈ తరుణంలో లోకేశ్ ను ఓ జాతీయ మీడియా ఛానల్ పలకరించింది. లోకేశ్ డిప్యూటీ సీఎం అనే వార్తలు లోకల్ మీడియాలో వస్తున్నాయని... మీ రాజకీయ లక్ష్యం ఏమిటని ఆ ఛానల్ ప్రతినిధి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా... తాను రాజకీయంగా మంచి పొజిషన్ లో ఉన్నానని లోకేశ్ చెప్పారు.ఎన్నికల్లో తమను ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించారని... 94 శాతం సీట్లలో కూటమి అభ్యర్థులు గెలిచారని లోకేశ్ అన్నారు. ప్రస్తుతం తనకు చేతినిండా పని ఉందని... తనకు అప్పగించిన శాఖలపై పూర్తి స్థాయిలో పని చేస్తున్నానని చెప్పారు. సీఎం చంద్రబాబు పెట్టిన టార్గెట్ లపై ఫోకస్ చేశానని తెలిపారు. గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థ దారుణంగా తయారయిందని... విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏపీని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేయాలనే చంద్రబాబు విజన్ కోసం తామందరం పని చేస్తున్నామని తెలిపారు.

# 'బేటీ బచావో, బేటీ పఢావో' పథకానికి పదేళ్లు పూర్తి...

మొదటి పేజి తరువాయి



అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియ జేయడంలో హితో దికంగా తోడ్పడ్డా యన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు. కాగా ప్రధాని మోదీ 2015 జనవరి 22న హర్యానాలోని పానిపట్‌లో ప్రారంభించిన బేటీ బచావో బేటీ పఢావో పథకం అమలులోకి వచ్చింది. క్షీణిస్తున్న పిల్లల లింగ నిష్పత్తి , లింగ-పక్షపాతం, ఆడపిల్లల మనుగడ, రక్షణ, విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అత్యంత ప్రభావవంతమైన సామాజిక కార్యక్రమాలలో ఒకటిగా పేరుగాంచింది. లింగ సమానత్వం, సాధికారత వైపు నిరంతర పురోగతిని సాధించడమే...

# ఏఐ హబ్ గా ఏపీ: ప్రపంచ వేదికపై మంత్రి లోకేష్

మొదటి పేజి తరువాయి




పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా పాఠ్యాంశాలు ఉండాలని, విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని మంత్రి లోకేష్ నొక్కి చెప్పారు. దావోస్ ) కుర్ పార్కు విలేజ్ లో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేష్ తో పాటు గ్లోబిస్ యూనివర్సిటీ ఫౌండర్ యోషితో హెూరి, మాంటెర్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రెసిడెంట్ డేవిడ్ గార్జా, పియర్సన్ సిఇఓ ఒమర్ అబోష్, యూనవర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్ ప్రెసిడెంట్ మిచైల్ స్పెన్స్, నెట్ వర్క్ ఫర్ టీచింగ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రెసిడెంట్ జీన్ దానియేల్ లారోక్, కార్నర్ స్టోన్ ఆన్ డిమాండ్ సిఇఓ హిమాన్షు పల్సులే, ఈటిఎస్ సిఇఓ అమిక్ సేవక్, ర్వాండా విద్యాశాఖ మంత్రి జోసెఫ్ సెంగిమన, యుఎఇ విద్యాశాఖ మంత్రి సారా ఆల్ అమిరి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికతలో వస్తున్న మార్పుల కారణంగా విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, తాజా అధ్యయనాల ప్రకారం వెయ్యికి పైగా ఉద్యోగులున్న 42% సంస్థలు తమ రోజువారీ కార్యకలాపాల్లో కృత్రిమ మేధస్సు ను ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ఏఐ వినియోగంలో భారతదేశం (59%), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (58%), సింగపూర్ (53%) అగ్రస్థానంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఏఐ ప్రాముఖ్యతను గుర్తించిన యునెస్కో, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఏఐకాంపిటెన్సీ ఫ్రేమ్‌వర్క్‌లను ప్రవేశపెట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఏఐ తో సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం విద్యార్థులకు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. భారత ప్రభుత్వం 'స్వయం' పేరుతో ప్రపంచంలోనే అతిపెద్ద మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను నిర్వహిస్తోందని, దీని ద్వారా వివిధ సామాజిక, ఆర్థిక నేపథ్యాలు కలిగిన విద్యార్థులకు ఉచిత విద్య అందుబాటులో ఉందని మంత్రి లోకేష్ తెలిపారు. 'మేక్ ఏఐ ఫర్ ఇండియా' వంటి కార్యక్రమాలు ఏఐ లో నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం, కార్పొరేట్ అవసరాలను తీర్చడంపై దృష్టి సారిస్తున్నాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ శిక్షణను ప్రోత్సహించడానికి, శిక్షణ పొందిన ఏఐ నిపుణులను తయారు చేయడానికి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మూడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.255 కోట్లు కేటాయించిందని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2047 నాటికి 95% నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని తయారు చేయాలనే లక్ష్యంతో STEM, AI విద్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన అన్నారు. ఏఐ మద్రాస్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్ తన విద్యార్థులను ఏఐ ఆధారిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పోటీ పడేలా సిద్ధం చేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచడానికి, నిరంతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టాలెంట్ హబ్‌గా మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, డీప్ టెక్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అంతరిక్షం నుంచి మహాకుంభ మేళా.. ఫొటోలు విడుదల చేసిన ఇస్రో

మొదటి పేజి తరువాయి

ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం దర్శనిమచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సంక్రాంతి రోజున ప్రారంభమైన (జనవరి 13) మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేసింది యూపీ ప్రభుత్వం. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేశారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

## ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్.. వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!

మొదటి పేజి తరువాయి



అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు.కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు.ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

## ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు పవన్ కళ్యాణ్ తీపికబురు..

మొదటి పేజి తరువాయి

ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించి వారి సలహాలు, సూచనల్ని స్వీకరిస్తున్నారు. అలాగే డీపీసికి సంబంధించి కూడా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగులకు తీపికబురు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ కసరత్తు ప్రారంభించారు.. అందుబాలో భాగంగా ప్రమోషన్లపై చర్చించేందుకు ఉద్యోగ సంఘాలతో బుధవారం సమావేశం నిర్వహించి.. వారి నుంచి సూచనలు, సలహాలను తీసుకుంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు ఈ ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ వేగవంతం చేయడానికి పంచాయతీరాజ్‌శాఖ కమిషనరేట్‌లో సిబ్బంది కొరత లేకుండా చూస్తున్నారు. దీని కోసం పీఆర్ ఎస్టాబ్లిష్‌మెంట్ వింగ్‌లో ఐదుగురు సిబ్బందిని డిప్యుటేషన్‌పై నియమించగా.. మరో నలుగుర్ని కూడా నియమించనున్నారు. అలాగే పదోన్నతుల అంశంలో ఇబ్బందులు ఎదురవ్వకుండా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఏటా డీపీసీ (డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖలో ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోనున్నారు అధికారులు. గతంలో ఈ ప్రమోషన్ల ప్రక్రియకు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. పదోన్నతుల కోసం ఏర్పాటు చేసే డీపీసీ నియమించిన తర్వాత ఏర్పడ్డ ఖాళీలకు మళ్లీ డీపీసీ ఏర్పాటు చేసే వరకు మోక్షం ఉండేది కాదు. అంటే ఒక నెలలో డీపీసీ ఏర్పాటు చేసి ప్రమోషన్లు ఇచ్చిన తర్వాత.. ఆ తర్వాత నెలల్లో ఖాళీ అయ్యే పోస్టులకు.. డీపీసీ ఏర్పాటు చేసేవరకు పదోన్నతులకు అవకాశం ఉండేది కాదు. దీంతో చాలామంది ఉద్యోగులు ప్రమోషన్లు లేకుండా రిటైరయ్యేవారు. అందుకే పంచాయతీరాజ్‌శాఖ అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని భావిస్తోంది. అందుకే ప్రతి ఏటా డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్‌శాఖలో పదోన్నతులే కాదు.. కారుణ్య నియామకాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేసి ఆ ప్రక్రియను కూడా ప్రారంభించారు. ఇప్పుడు పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగ సంఘాలతో సమావేశం తర్వాత ప్రమోషన్ల ప్రక్రియ మొదలుపెట్టనున్నారు.

## ఏడు పాయింట్లతో ఆప్, మేనిఫెస్టో.. బీజేపీని ఇరుకునపెట్టేలా కీలక డిమాండ్లు

మొదటి పేజి తరువాయి

ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని

ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..

1 కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి.2. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. 3. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. 4. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. 5. నిత్యవసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. 6. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. 7. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి.పన్నుల ద్వారా వచ్చే సొమ్మును విద్యతో పాటు ద్రవ్యోల్బణం నుంచి మధ్యతరగతి వారిని కాపాడేందుకు తాము వినియోగిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలను తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను పెంచినట్లు గుర్తుచేశారు.ఆమ్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఢిల్లీ సీఎం అతిషి సైతం పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో బీజేపీ నేతలు రౌడీయిజం చేస్తున్నారంటూ అతిషి ఫైర్ అయ్యారు.

ఎన్నికల బరిలో 699 మంది అభ్యర్థులు : ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. 70 స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరిగింది. అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. ఢిల్లీలో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గం ఇదే.ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించి.. 8 తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనుండటం తెలిసిందే.

# మెగా పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ కం పెనీ కృష్ణారెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్టుపై మేఘా ఎంఇఐఎల్ దాదాపు రూ.11 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నది. నిర్మాణ దశలో దాదాపు వె య్యి మందికి ఉద్యోగాలు లభించనున్నా యి. కార్యకలాపాలు ప్రారంభించిన తర్వా త అదనంగా మరో 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అవసరమైన ఉద్యోగుల నియామకాలకు కంపెనీ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కూడా నిర్వహిస్తుంది. ఈ చర్చల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 లక్ష్య సాధనలో పాలుపంచుకునేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు మే ఘా కంపెనీ అధినేత ప్రకటించారు. దీంతో పాటు మేఘా కంపెనీ బ్యాటరీ ఎనర్జీ స్టోరే జీ సిస్టమ్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు మ రో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రమంతటా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ప్రాజెక్టును స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయుపై సంతకాలు చేశాయి. రాష్ట్రంలో ఎంపిక చేసిన ప్రదేశాలలో 100 ఎంవీహెచ్‌ల బ్యాటరీ ఎనర్జీ స్టో రేజీ వ్యవస్థను ఈ కంపెనీ అభివృద్ధి చే స్తుంది. దీనికి రూ.3000 కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చింది. దీంతో రెండేండ్ల లో 1000 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 3వేలమందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుం ది. ఇంధన నిల్వ, గ్రిడ్ స్థిరత్వం, పీక్ లోడ్ నిర్వహణలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుంది. మేఘా కంపెనీ పర్యాటక రంగంలోనూ పెట్టుబడులకు ముందుకొచ్చింది.




అనంతగిరిలో ప్రపంచస్థాయి లగ్జరీ వెల్నెస్ రిసార్ట్ ఏర్పాటు చేసేందుకు మెఘా కంపెనీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన మౌలిక సదుపాయాల సంస్థ భాగస్వామ్యంతో ఈ రిసార్ట్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్ల పెట్టుబడి పెడుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే దాదాపు రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.

# పశు ఆరోగ్య సిబిరాలు కార్యక్రమం బ్యాచ్ - బి, 3వ రోజు వెటర్నరీ డిస్పెన్సరీ



ఎటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం, గౌరీదేవిపేటలో డాక్టర్ కుర్రి మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ - ఏటపాక మండలం ఈరోజు కార్యక్రమం లో




మందుల పంపిణీ, టీకాలు వేయడం, నులిపురుగుల నివారణ, కృత్రిమ గర్భధారణ మరియు గర్భధారణ నిర్ధారణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటుబోయిననాగేశ్వరరావు , ఆకుల నాగేంద్రరావు,వీధుల నరసింహారావుములకలపల్లి విజయబాబు పశుసంవర్ధక సహాయకులు నాగలక్ష్మి, కాకా రమేష్, కొండయ్య, రాంప్రసాద్, పెంటయ్య, దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

# అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ఆర్థిక సహాయం




ఎటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలం లో గౌరీ దేవి పేట గ్రామం మరియు పాలమడుగు గ్రామాలలోఅంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6000. వేల రూపాయలు ఆర్థిక సహాయంఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామం లో. యన్నం రామకృష్ణ పాలమడుగు గ్రామంలో తాటి ముత్తయ్య. అనారోగ్య కారణాల తో మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్ మానవతా దృక్పథంతో మరణించిన కుటుంబానికి




తలా ఒక 3000 . రూపాయలు చొప్పున మొత్తం 6000.వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎటపాక మండల వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు టీడీపీ నాయకులు కణితి మధు . మీడియం సురేష్. పర్షిక భద్రయ్య బుద్ధుల శీను ఆకుల పుల్లారావు. భద్ర రావుయన్నం వాసు.పాస్టర్ ఉయిక సింగయ్య .ఇరప్ప ఎర్రయ్య వాసం వెంకటేష్ జమాల్ ఖాన్చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అగ్నికి ఆహుతైన ఆటో!! లక్షల్లో ఆర్థిక నష్టం!!!



నార్పల(జనం రిపోర్టర్ ): మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల శివాలయం గుడి ముందర నిన్న రాత్రి 11 గంటల సమయంలో బ్యాటరీ షార్టేజ్ వలన ఆటో పూర్తిగా దగ్ధమైంది. రాత్రి సమయంలో ఆటోలో మంటలు రావడం, ఆ మంటలను అదుపు చేయడానికి పాత బస్టాండ్ లో ఉన్న కొందరు ప్రయత్నం చేయగా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడం గమనార్హం. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోగా ఆర్థిక నష్టం దాదాపు నాలుగు లక్షల దాకా జరిగినట్లు బాధితులు మీడియాకు తెలిపారు. పొట్టకూటి కోసం ఒంగోలు జిల్లా అద్దంకి చెందిన బాధితులు స్టీలు సామానుల వ్యాపార నేపథ్యం కోసం నార్పల మండలానికి వచ్చారు. మొత్తం ఎనిమిది మంది రెండు ఆటోలలో స్టీలు సామాన్లతో నార్పలకు వచ్చారు. అందులో ఒక ఆటో, స్టీలు సామాన్లు మొత్తం కాలి బూడిద అవడం విశేషం. బాధితులు గ్రామస్తులు మరియు పెద్దలు తమకు తోచిన సహాయం చేసి ఆదుకోమని ఆర్ధనాథాలతో మీడియా ద్వారా వేడుకోవడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

# అర్హులకే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి... లేకుంటే ఆందోళనలు చేస్తాం



నార్పల (జనం రిపోర్టర్ ):నార్పల మండల తాసిల్దార్ కార్యాలయం నందు బుధవారం రోజున అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల అర్జీలను పరిశీలించడానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా నార్పల సిపిఐ మండల నాయకులు ఆర్ డి ఓ కేశవ నాయుడు కి గత ప్రభుత్వం అనర్హులకి ఇచ్చిన ఇళ్ల స్థలాలకి సంబంధించిన ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. సానుకూలంగా ఆర్డీవో అనర్హులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను పునర్ పరిశీలన చేస్తామని తెలిపారని సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర తెలిపారు. మీడియాతో సాకే గంగాధర మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 196, 197, 11 గత ప్రభుత్వంలో అనర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి అనర్హులను తొలగించి, అర్హులు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇళ్ల పట్టాలివ్వాలని ఆర్డీవో కి రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే.గంగాధర్ సీనియర్ నాయకులు సుధాకర్ నాగరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య నారాయణప్ప తిమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు

# జీవిత బీమాపై జీఎస్టీ విధించడం దారుణం ఐసీఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు



వనపర్తి ప్రతినిధి గద్వాల (జనం రిపోర్టర్ ):జీవిత బీమా పై జిఎస్టి విధించడం కేంద్ర ప్రభుత్వానికి తగదని ఐ సి ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బంజి రంగారావు ఆరోపించారు. బుధవారం గద్వాలలోని ఎల్ఐసి బ్రాంచ్ లోమధ్యాహ్నం భోజన విరామ టైంలో లంచ్ హావర్ లో కార్యాలయ ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గెట్ మీటింగ్ లో ఐసిఈయు ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ హైదరాబాద్ డివిజన్ నాయకత్వం ఒక పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు.1. క్లాస్ 3 క్లాస్ 4 ఎంప్లాయిస్ ని రిక్రూట్మెంట్ చేయాలని 2 . ఏఐఐటిఏ ను రికగ్నైజేషన్ చేయాలి. మొదటి డిమాండ్ ఎల్ఐసి లో రిక్రూట్మెంట్ జరగడం లేదు. అదే విధంగా 2023 2024 సంవత్సరం లో 873 మంది ఉద్యోగస్తులు పదవీ విరమణ పొందారు.అదేవిధంగా 2024/ 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 770 మంది రిటైర్డ్ అయిపోయారు. మార్చ్ 2025 వరకు ఇంకా 195 మంది రిటైర్ అవుతున్నారు. అదేవిధంగా 2025 నుండి 2026 మార్చి వరకు 1084 ఉద్యోగస్తులు పదవి విరమణ పొందుతున్నారు కాబట్టి ప్రతి సంవత్సరము యధావిధిగా ఒక్క వెయ్యి పైన ఉద్యోగస్తులు పదవి విరమణ పొందుతున్నారు. ఇలా రిక్రూట్మెంట్ లేకుంటే క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగస్తులు రిక్రూట్మెంట్ లేకపోతే ఎల్ఐసి ప్రభుత్వ రంగ సంస్థ పరిస్థితి ఏంటి. ప్రస్తుతం మన ప్రభుత్వం ఎల్ఐసి లో క్లాస్ త్రీ ఉద్యోగస్తులు 50 వేల లోపు ఉన్నారు ప్రతి సంవత్సరము 1000 మందికి పైగా రిటైర్డ్ అవుతుంటే ఆఫీస్ పని భారం పెరుగుతుంది మిగిలిన ఉద్యోగస్తులపైన కావున మేనేజ్మెంట్ తక్షణమే క్లాసు త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగులను రిక్రూట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రెండవ డిమాండ్ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ ని కొన్ని సంవత్సరాల నుండి మా నాయకులు డిమాండ్ చేస్తుంటే కూడా రికగ్నైజేషన్ చేయడం లేదు. కాబట్టి ఇక ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ ని రికగ్నైజేషన్ చేయాలన డిమాండ్ చేస్తున్నాం లేదంటే ముందు ముందు ఆల్ ఇండియా నాయకత్వం లో ఏ పిలిపిచ్చినా ఆ పిలుపుని కచ్చితంగా అమలు చేస్తూ ముందుకు సాగుతామని చెప్పి కోరుచున్నాము.మూడవ డిమాండ్ 2012 రిక్రూట్మెంట్లో జాయిన్ అయినా ఉద్యోగస్తులందరికీ కూడా ఓల్డ్ పెన్షన్పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఎందుకంటే ఇప్పటికీ 13 సంవత్సరాలు సర్వీస్ అయినా కూడా మాకు పెన్షన్ బెనిఫిట్ లేదు కాబట్టి మేనేజ్మెంట్ గవర్నమెంట్ 2012 బ్యాచ్ ఎల్ఐసి ఉద్యోగులు అందరికీ ఓల్డ్ పెన్షన్పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో . జావళి గారి పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):విజయవాడ తరిగోపాల వాస్తవ్యులు శ్రీ ఓంకార్ వారి సతీమణి విజయ కుమారి విజయ కుమారి కూతురు జావళి గారి పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం అందివ్వాలని మంచి ఉద్దేశంతో దివ్యాంగ్ రక్షక్ పౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులు పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ మేము ఎక్కడ ఉన్నా మమ్మల్ని నమ్మి ఇటువంటి మంచి కార్యక్రమం అందించినందుకు ముందుగా విజయ కుమారి మరియు ఓంకార్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న %%. జావళి గారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇలాగే ఈ వీడియో చూస్తున్న మిగతావారు కూడా ఇటువంటి కార్యక్రమాలు సంవత్సరానికి ఒకటైన చేయాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, శ్రీను, రాధా తదితరులు పాల్గొన్నారు

# తాండూరు మండలం కరన్ కోట్ లో ప్రజా పాలన గ్రామ సభ లో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాదఅధికారులు.!!





వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తులు స్వీకరించిన మహేందర్ రెడ్డి ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందిస్తాము వికారాబాద్ జిల్లాలో లక్ష తొమ్మిది వేల మంది రైతులకు 2 లక్షల చొప్పున 850 కోట్ల రూపాయల రుణమాఫీ అందించాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నివేదించతాండూర్ కు నిధులు వరదలా తెప్పించి అభివృద్ధికి ఎమ్మెల్యేకు పూర్తి సహకారం అందిస్తాం.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలి. అధికారులు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలి.కరణ్ కోర్ట్ గ్రామం నియోజకవర్గంలోనే పెద్ద గ్రామం కాబట్టి ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా చూస్తాం. గతంలో తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన రోజుల్లో అన్ని మండలాలలో రోడ్ల అభివృద్ధికి, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు రప్పించాం. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులకు నిధులు అందించాం అన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభల్లో అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే -పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు




జూలపల్లి,(జనం రిపోర్టర్ ): జూలపల్లి మండలంలోని, పడకపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు , గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు మాఫీ , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామని అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన సంక్షేమ పథకాల అమలుకు కార్యచరణ చేపట్టమని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసా మార్గదర్శకాలు ప్రకారం వ్యవసాయ భూమిలేని కుటుంబాలను గుర్తించామని వీరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని దీనికి సంబంధించిన జాబితా గ్రామాలలో ప్రదర్శిస్తామని ,ఏదైనా అభ్యంతరాలు ఉన్నా , ఇంకా ఎవరైన అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని వాటిని కూడా పరిశీలించి అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏవో, మండల ప్రత్యేక అధికారులు మరియు పుల్లూరి వేణుగోపాల్ రావు, కొమ్ము పోచలు,సమా రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్,పుల్ల రావు, పర్శరాములు, వెంకటేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, నర్సింగం, అంజయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో అప్రమత్తంగా ఉండాలి..... సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం.... పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 22. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు, కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతోపాటు క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ అండ్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటిపైన పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు గడించవచ్చు అని, నమ్మించి ప్రజల నుంచి డబ్బులను దోచేస్తున్నారన్నారు. ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీమ్లను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత డబ్బుతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పిస్తారన్నారు. సభ్యత్వం పొందిన వారితో మరికొంత మందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలను ప్రలోభపెడుతూ, కోట్లలో డబ్బులు కొల్లగొట్టడం ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఇలాంటి స్కీమ్ ల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రించాలంటే వాట్సప్ యాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను, ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ , అప్లికేషన్స్ ను ఎవరు కూడా ఓపెన్ చేయడం కానీ, ఇన్స్టాల్ చేయడం కానీ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమీప పోలీస్టేషన్ లలో కానీ ఫిర్యాదు చేయాలన్నారు. లేదా కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లోనైనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# దేశంలో మహిళల పైన జరుగుతున్న అనిచివేతలను పౌర సమాజం తిప్పి కొట్టాలి.....

ప్రగతిశీల మహిళా సంఘం ఎన్టీపీసీ. పట్టణ అధ్యక్షురాలు బుడిమే సరోజన....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 22.బుధవారం ఎన్టిపిసి లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్ర కమిటీల ఐక్యత సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు ఎన్టిపిసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బుడిమే సరోజన, ఎస్ రాయమల్లమ్మ. లు మాట్లాడుతూ..మహిళల పైన రోజు రోజుకు హత్యలు, అత్యాచారాలు, అణిచివేతలు, వరకట్న దాడులు పెరిగిపోతున్నాయని లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా పి ఓ డబ్ల్యు పోరాడుతుందని పేర్కొన్నారు. అణిచివేతలకు ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడమని అణిచివేతలు నిర్బంధాలు మా సంఘానికి కొత్త కాదని, ఎమర్జెన్సీ కాలంలోనే ప్రభుత్వ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడామని, విద్య ఉద్యోగ, ఆరోగ్య, ఉపాధి రంగాల కోసం పోరాడాలని, మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నామని ఆమె అన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కానీ మహిళలకు సమాజంలో మంచి గుర్తింపు



ప్రభుత్వాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. రోజు రోజుకి మహిళల పైన లైంగిక దాడులు గృహ హింస, హత్యలు, మానభంగాలు, అణిచివేతలు, వరకట్నహత్యలు పెరిగిపోతున్నాయని ఇంకా సరైన శిక్షలు దోషులకు పడటం లేదు అన్నారు.మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. డిమాండ్ చేశారు.ఈ క్రమంలో మంచిర్యాల పట్టణంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రెండు రాష్ట్ర కమిటీల ఐక్యత సభ లో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం ఎన్టీపీసీ. టౌన్ నాయకురాలు ఎం శాంత, బి ప్రమీల, పి రాజేశ్వరి, కల్వల పద్మ, బిట్ల శ్రీజ, కె రాజేశ్వరి, రాచర్ల జమున, పి శంకరమ్మ. లతోపాటు 25 మంది మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో నిరంతరంగా పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపిఎస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ):అక్రమ రవాణాల పైన జిల్లాలో నిరంతరంగా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలోని యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు చేసి 4 ఇసుక ట్రాక్టర్ లు మరియు ఒక కలప ట్రాక్టర్ ను



పట్టుకొని సిజ్ చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. ఇట్టి వివరాలు టాస్క్ ఫోర్స్ బృందం యాలాల్ పిఎస్ పరిధిలోని రస్నాం గ్రామ శివార్లలో అనుమతి లేకుండా కలప రవాణా చేస్తున్నా ట్రాక్టర్‌ని మరియు విశ్వనాథ్ పూర్ గ్రామ శివారులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా 4 ఇసుక ట్రాక్టర్ లను కూడా పట్టుకొని సిజ్ చేసి యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, అక్రమ రవాణాలు జరిగిన వెంటనే టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం యొక్క గ్రామసభ సమావేశం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):అనవల్లపూడి తంగేళ్ళమూడి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి పి సంధ్యారాణి గారి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క గ్రామసభ సమావేశం మరియు క్షేత్ర సందర్శన రైతులతో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి పి సంధ్యారాణి గారు మాట్లాడుతూ ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును ఆర్థిక నష్ట పరిమితి



స్థాయి నుంచి ఉండటం గమనించడమైనదని దాని నివారణ కొరకు యమ మెట్టిన్ బనోజోయట్ 80 జిఎం ఎకరానికి లేదా నోవో విఆర్ఓ 10 ఈసీ 400 ఎంఎల్ బై ఫైవ్ ఎస్ జి ఎకరానికి లేదా స్పైనో టోరం 11.7 ఎస్సీ 160 ఎం.ఎల్ బై ఎకరానికి చొప్పున మందులను మార్చి మార్చి ఏదో ఒకదానికి వారం నుండి పది రోజులు ఎవరిలో పిచికారి చేసే నివారణ చేసుకోవాలని తెలియజేశారు ఒకటి రెండు రకాల పురుగుమందులను కలిపి పిచికారి చేయరాదని పురుగుమందులు మోతాదు ఎక్కువగా గాని తక్కువ గాని వాడరాదని ప్రధాన వాడినచో పురుగుమందులను తట్టుకొని పెరిగే శక్తి పెరిగిన తర్వాత వాడే పురుగు మందులు పనిచేయకపోవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ ఆర్వి శివాజీ గారు మరియు ఎస్ వి శివారావు గారు గ్రామ వ్యవసాయ సహాయ కుడు వి ఏ ఏ వై గోపి అనవర్లపూడి మరియు తంగెలమూడి రైతులు పాల్గొన్నారు ఇట్లు పి .సంధ్యారాణి మండల వ్యవసాయ అధికారిని పెదకాకాని

## ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రతా కార్డుల

### జాబితాలో అర్హుల పేర్లు రాని వారు వార్డు సభలో దృష్టికి తీసుకురావాలి...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 22. ఇందిరమ్మ ఇండ్లు , కొత్త ఆహార భద్రతా కార్డుల జాబితాలో అర్హుల పేర్లు రాకపోయినా , అనర్హులకు వచ్చినా వార్డు సభలో దృష్టికి తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 38వ. డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ, గతంలో స్వీకరించిన ప్రజా పాలన ధరఖాస్తులు , మీ సేవ లో సమర్పించిన ధరఖాస్తులు ,సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆధారంగా లబ్దిదారుల జాబితా తయారు చేయడం





జరిగిందని అన్నారు. వార్డు సభలో జాబితాలోని పేర్లను చదవడంతో పాటు ప్రదర్శనకు ఉంచామని అన్నారు. అర్హత ఉండి జాబితాలో పేర్లు లేనట్లయితే కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్త ధరఖాస్తులను మునిసిపల్ కార్యాలయంలోనూ స్వీకరించడం జరుగుతుందని అన్నారు.

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ, వార్డు సభలో చదువుతున్న జాబితాలో పేర్లు ఉన్న వారు మళ్ళీ ధరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని అన్నారు. కొత్త ధరఖాస్తు సమర్పించడానికి ముందు, ప్రదర్శనకు ఉంచిన జాబితాలో పేరు లేదని నిర్ధారించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జంగపల్లి సరోజన , నగర పాలక సంస్థ ఇ ఇ రామన్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు తదితరులు పాల్గొన్నారు. కాగా వార్డు సభలు బుధవారం 3,4, 8,9,13,18,19,23,24,2 8,29,33,34,38,39,43,44,48,49 వ డివిజన్ లలో నిర్వహించగా గురువారం 5,10,14,15,20,25,30,35,40,45,50 డివిజన్ లలో జరగనున్నాయి.

# మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.....

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 22.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న, దొంగాలించబడిన సెల్ ఫోన్ ల స్వాధీనంకు సంబందించి, సిపి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్ నేతృత్వంలో రామగుండం కమీషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు స్వాదినం చేసుకొన్నా సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా పోగొట్టుకున్న, దొంగలించబడిన సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు.ఈ సందర్భంగా సిపి సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ గురించి వివరిస్తూ... దొంగతనం కాబడిన కానీ లేదా, పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ఆచూకీ కోసం సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి



వరకు 5280 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో ఇప్పటి వరకు 1538 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని, గత కొంతకాలంగా సిసిఎస్ ,ఐటి సెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు 200ల సెల్ ఫోన్ల ను గుర్తించి, స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రామగుండం పోలీస్ కమీషనరేట్ లో తేది 19-ఏప్రిల్ -2023 నుండి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకం అయ్యిందని ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా, మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని అన్నారు.



ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్ లను వెతికి పెట్టడానికి కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని, అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న, లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు,అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవాడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. %జజు×=% పోర్టల్ అనేది ప్రజలకు వారి మొబైల్ ఫోన్లు పోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు తెలియజేసి, వాటిని తిరిగి పొందేందుకు సహాయపడుతుంది. పోర్టల్‌లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్‌వర్క్‌లలో ఉపయోగించగల గకుండా బ్లాక్ చేస్తుంది, దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుంది. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉంది, ఫోన్లు తిరిగి పొందడం సులభమవుతోంది అన్నారు. ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ మీట్‌లో పాల్గొన్న వారు, పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, తమ జీవితాలలో ఈ



సాయాన్ని చాలా విలువైనదిగా అభివర్ణించారు. మొబైల్ ఫోన్ రికవరీ లో పాల్గొన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐ లు ఏ మధుసూదన్ రావు కే నరేష్, బి జీవన్, ఎం చంద్రశేఖర్, ఎం శివకేశవులు, ఎన్ శ్రీధర్, బి భూమన్న, ఎన్. శామ్యూల్ పాల్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ దేవేందర్, ప్రేమ్ సింగ్, సత్తయ్య, హేమ సుందర్,, దేవేందర్, కానిస్టేబుల్స్ రాజమౌళి, విష్ణు, జి సతీష్, జయచంద్ర, బి శ్రీనివాస్, భరత్, ఐటీ సెల్ కోఆర్డినేటర్ కో- ఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము, బి.రమేష్, వి. రాజేందర్ లను సీపీ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్...



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పదిమంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను




కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వ పాలనతో గ్రామాల రూపురేఖలు మారిపోతాయి.. అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలుస్తాయి

### నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి మరింతగా కృషి అధికారులు సమన్వయంతో పనిచేయాలి పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ): నందిగామ, జనవరి 22: ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని, భారీగా నిధులు తెస్తున్నారని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం కాకానీ నగర్ కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, ఆర్.డబ్ల్యుయస్, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వైసీపీ అరాచక పాలన వల్ల గాడి తప్పిన వ్యవస్థల్ని ఆరు నెలల్లో సీఎం చంద్రబాబు సరిదిద్దారని, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారని సౌమ్య తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రోడ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గ్రామాల మధ్య సరైన రోడ్లు లేక ఐదేళ్లుగా అవస్థలు పడుతున్నారని, మరలా కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో రోడ్ల సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మెలగాలని పేర్కొన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసి ఇతర ప్రాంతాల్లో ఏర్పాట చేసేప్పుడు, మంచినీటి పైపులైన్ల నిర్మాణంలోనూ, ఆక్రమణలకు గురైన రహదారులను ఖాళీ చేయించే క్రమంలో పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు.

## చిన్నమంగళారం నుంచి గోపులారం కు వెళ్లే మూసి వాగు రోడ్డు కు మరమ్మాతులు



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల (జనం రిపోర్టర్ ): ఇటీవల కురిసిన వానలకు చిన్నమంగళారం నుండి గోపులారం గ్రామాల మధ్య మూసి వాగు పైన రోడ్డు కొట్టుకుపోవడం వల్ల గత కొన్ని నెలలుగా రాకపోకలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్యను గుర్తించిన పెద్దలు మరియు అవిశిపేట ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యం లో చిన్నమంగళారం నుంచి గోపులారం వెళ్లేందుకు మట్టి రోడ్డు వేయించి ప్రయాణికుల కష్టాలను తీర్చినందుకు గ్రామస్థులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు గ్రామ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని నిడుబ్రోలు, పొన్నూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మినుము, పెసర, మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు సందర్శించి రైతులతో చర్చించారు. మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు ఉనికిని రైతులు గమనించాలని సూచించారు. రైతులకు సస్యరక్షణ చర్యల్లో భాగంగా గుళికలు కార్బో ఫ్యూరాన్ 3జి 10 కేజీలు ఒక ఎకరానికి చొప్పున వాడాలని తెలియజేశారు. మినుము, పెసర పంటలలో ఆకు చుట్టు పురుగు, మారుకా మచ్చల పురుగు ఉనికిని గురించి రైతులకు అవగాహన కల్పించారు. మినుము, పెసర పంటలలో వచ్చు బూడిద తెగులు గమనించి సరైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.మినుము, పెసర పంటలలో మంచి దిగుబడి సాధించేందుకు ఫార్ములేషన్ నెంబర్- 4 పొటాషియం నైట్రేట్ పోషకాలను ఎటువంటి పురుగుమందు తెగులు మందుతోనైనా కలిపి పిచికారి చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది వేము ప్రియాంక ,జయశ్రీ, సురేష్ బాబు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల అప్రమత్తతోనే సుఖ ప్రయాణం.







పొన్నూరు (జనం రిపోర్టర్ ):ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందని గుంటూరు జిల్లా ఉపరవాణా కమీషనర్ కే. సీతారామిరెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా ఉపరవాణా కమీషనర్ కే. సీతారామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలలో పనిచేసే డ్రైవర్లు మరింత అప్రమత్తతో పాటు పరిమితికి మించి విద్యార్థులను బస్సు లోపలికి అనుమతించ రాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూగానీ, అధిక వేగంతో బస్సులను నడుపరాదని డ్రైవర్లను హెచ్చరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డ్రైవర్లందరూ మెడికల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. ప్రాణం ఎంతో విలువైనదని, ఏ ఒక్కరూ కూడా రోడ్డు ప్రమాదాల్లో మరణించకూడదనే ఉద్దేశ్యంతో డ్రైవర్లకు అవగాహన కల్పించే విధంగా భద్రతా మాసోత్సవాలను నిర్వహిన్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పదేపదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ సామాన్య ప్రజలు పెడచెవిన వేస్తున్నారన్నారు. పొరపాటున జరగరానిది ఏదైనా జరిగితే బస్సులో ప్రాథమిక చికిత్సకు సంబంధించిన కిట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బస్సు రన్నింగ్‌లో ఉన్నప్పుడు విద్యార్థులను ఎక్కడం, దిగడానికి అనుమతించుకూడదని హెచ్చరించారు. ప్రతి ఒక్క డ్రైవర్ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమంగా డ్రైవింగ్ చేస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ డ్రైవర్లను సన్మానించారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, తెనాలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు టీ.రాఘవరావ్, మధుసూదన్‌రావ్, చేబ్రోలు మండలం ఎస్ఐ డీవీ.క్రిష్ణ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల కుటుంబాల్లో ఆనందం: కందుల వేణు వర్ధన్.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):కల్లుగీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు బుధవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులపై కందుల వేణు వర్ధన్ హర్షం వ్యక్తం చేశారు. కల్లుగీత కార్మికుల కుటుంబాల్లో అనందాన్ని నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇది బీసీల ప్రభుత్వమని మరోసారి స్పష్టమైందని చెప్పారు. కులవృత్తినే నమ్ముకొని ఇబ్బందులు పడుతున్న కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం చారిత్రక నిర్ణయమని అన్నారు. జగన్ ప్రభుత్వం చీప్ లిక్కర్ ను తీసుకొచ్చి కల్లుగీత కార్మికులను రోడ్డున పడేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం బీసీలతోపాటు అన్ని వర్గాలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు.

## బాధితులకు బాసటగా నిలిచిన శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొండలపాడు శివకృష్ణ చౌదరి



నార్పల,(జనం రిపోర్టర్ ):ఒంగోలు జిల్లా అద్దంకి చెందిన వలస వ్యాపారులు ఎనిమిది మంది తమ వ్యాపారం కోసం నిన్న రాత్రి నార్పల గ్రామానికి వచ్చి శివాలయం వద్ద తమ ఆటోతో పాటు జీవనధారమైన స్టీల్ సామాన్లను ఒకచోట పెట్టి నిద్రిస్తుండగా అర్ధరాత్రి 11.30 గంటల సమయంలో ఆటో నుండి మంటలు చెలరేగడంతో వారు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచారు. అప్పటికే వారి జీవనధారమైన స్టీల్ సామాన్లు, ఆటో



పూర్తిగా ఆ మంటల్లో దగ్నం కావడం జరిగింది. వ్యాపారం కోసం అప్పుగా తెచ్చిన సామాన్లు, ఆటో కాలిపోవడంతో బాధితులు ఏమి చేయాలో తెలియని స్థితిలో అర్ధనాదాలతో గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి గారు వెంటనే స్పందించి తక్షణ సహాయంగా 10వేల రూపాయలు వారి ట్రస్ట్ బృందం ద్వారా బాధితులకు అందజేశారు. స్వయంగా బాధితులను కలిసి ఇవ్వాలనుకున్న వారు నార్పలలోని తిక్కయ్యస్వామి ఆశ్రమంలో బాధితులను కలవవచ్చు.

## ఈనెల 26న మటన్, చేపల దుకాణాలు బంద్.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఈనెల 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పొన్నూరు మున్సిపల్ పరిధిలో మాంసము ,చేపలు వివిధ జంతువులను వధించటం నిషేధించడమైనదని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గణతంత్ర దినోత్సవాన్ని గౌరవించి మాంసము చేపల దుకాణ యజమానులు పురపాలక సంఘ సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. జనవరి 26 ఆదివారం నాడు మాంసము, చేపలు విక్రయించిన ఎడల చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ బాబు హెచ్చరించారు. భక్తి భావనతో ప్రతి ఒక్కరు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం
### డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



వరంగల్(జనం రిపోర్టర్ ): నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ మోటార్ వేకిల్ ఇనిస్పెక్టర్ ఆర్. శోభన్ బాబు ముఖ్య అతిథి గా హాజరై డిపో లో పనిచేస్తున్న డ్రైవర్ సోదరులకు, అందరి ఉద్యోగులకు డ్రైవింగ్ చేసే సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ఉద్యోగులు డ్యూటీ కి వచ్చే ముందు ఇంటికి పోయేముందు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని కోరారు. అనంతరం ఉత్తమ డ్రైవర్ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ , సూపర్ వైజర్లు డి ఎస్ నారాయణ, ఎ డి సి లు, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నందిగామ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ఆటల పోటీలు ప్రారంభం



వరంగల్ (జనం రిపోర్టర్ ):నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆటల పోటీలు ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ అభివృద్ధి సాధించవచ్చు. ఆటలు ఆడటం వల్ల మనం ఆనందంగా ఉంటాము, మన శరీరం ధృడంగా ఉంటుంది. ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండవచ్చు.ఆటలు ఆడటం వల్ల రక్తపోటు, రక్తంలోని చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి.ఆటలు ఆడటం వల్ల ఊబకాయం ప్రమాదం తగ్గుతుంది.ఆటలు ఆడటం వల్ల కండరాల బలం పెరుగుతుంది.ఆటలు ఆడటం వల్ల శక్తి స్థాయిలు పెరుగుతాయి.ఆటలు ఆడటం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది.ఆటలు ఆడటం వల్ల సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం నేర్చుకుంటాం.ఆటలు ఆడటం వల్ల కొత్త విశ్వాసం, నైపుణ్యాలు పెరుగుతాయి. ఈ క్రీడలు పాఠశాల ఆవరణంలో మూడు రోజులు జరుగుతాయి అని అన్నారు. వాటిలో



గెలుపొందిన వారికి 26 జనవరి రిపబ్లిక్ డే రోజు బహుమతులు అందించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే మన పాఠశాలకు క్రీడ ప్రాంగణం లేక చాలా ఇబ్బంది పడడం జరుగుతుంది దీనికి సంబంధిత అధికారులు సంబంధించి క్రీడ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, ఉమా, సుచరిత, రమాదేవి ఉపాధ్యాయులు , యాకుబ్ రెడ్డి ,అనిల్, నాగరాజు, శ్రీధర్, శ్రీనివాస్, చారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల భారీ బందోబస్తుతో నల్లబెల్లి మండలంలో గ్రామసభ







## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల అభివృద్ధి : దొంతి

వరంగల్ (జనం రిపోర్టర్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో నేడు నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారనీ మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా సాగు చేసే భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నాము. మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా కొనసాగుతాయనీ,ఈ జనవరి 26 న కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 లకే ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.లి ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 5 లీ టర్ల నాటుసారా సీజ్



రేపల్లె (జనం రిపోర్టర్ ):డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ ,బాపట్ల వారి ఆదేశాలు మేరకు నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతి పరిధి గల అదవల గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా గురించి వచ్చిన సమాచారం మేరకు , స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ గారు బుధవారం వారి సిబ్బందితో కలిసి అదవల గ్రామ%శీ% పరిసర ప్రాంతాలలో గస్తి తిరుగుతుండగా పాలరేవు బ్రిడ్జి సమీపం లో ఒక మహిళ ప్లాస్టిక్ క్యాను పట్టుకుని అనుమానాస్పదముగా కనిపించడం జరిగింది . ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ గారు అనుమానముతో ఆమెను విచారించి తన దగ్గర ఉన్న 05 లీటర్ల పరిమాణం కలిగిన ప్లాస్టిక్ క్యాను ను పరిసిలించగా అందులో 05 లీటర్ల నాటుసారాయి లభించింది.అంతట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ గారు ఆమెని అరెస్ట్ చేసి ఆమె దగ్గర ఉన్న క్యాను ను స్వాదినపరచుకున్నారు . ఈ దాడులలో కానిస్టేబుల్ కె త్రివేణి కె.శ్రీనివాసరెడ్డి, కె మధుసూదన్ రావు , పీ.శ్రీనివాసరెడ్డి , కె వెంకట రమణ మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది

## ఎన్ పి ఎస్ ఎస్ యాప్ కోసం రైతులకు అవగాహన కార్యక్రమం



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):సిరిపురం,పేరవరం మరియు లింగంపర్తి గ్రామాల నందు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ ఎన్.పి ఎస్ ఎస్ యాప్ నందు ప్రతీ ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని తమ పొలంలో ఉన్న పురుగు మరియు తెగుళ్ల వివరాలను ఫోటో తీసి అప్లోడ్ చేయడం ద్వారా నివారణ మార్గాలు తక్షణమే తెలుసుకోవచ్చును అని తెలిపారు. క్షేత్ర సందర్శన చేసి



ఎన్ పి ఎస్ ఎస్ యాప్ వినియోగం గూర్చి డెమో రూపంలో వివరించారు. జీవన ఎరువులు అజోస్పైరిల్లం, రైజోబియం, పాస్ఫో బాక్టీరియా ల వినియోగం ద్వారా చాలా వరకు ఎరువుల వాడకం తగ్గడంతో పాటు నాణ్యమైన పంటను పండించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనశాఖ అధికారి డి.శ్రీవల్లి, సిరిపురం గ్రామ నీటి సంఘం అధ్యక్షులు చిలకమర్తి ఆదినారాయణ, పేరవరం గ్రామ సర్పంచ్ భేరి సూర్యవరలక్ష్మి,గ్రామ ప్రజా ప్రతినిధులు కర్రి.సుబ్బారావు, కర్రీ.సూర్యప్రకాష్, అవసరాల.కరణం, బర్ల.అర్జునరావు, నీటిసంఘము వైస్ ప్రెసిడెంట్ ఏలూరి రాంబాబు, దేగల సత్యనారాయణ, చెరుకు.శ్రీనివాస్, వేమగిరి.సత్యానందం,నల్లాల బుజ్జి, లింగంపర్తి గ్రామ జ్యోతుల వీరస్వామి, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరరావు, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు, గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా బీజేపీ అధ్యక్షులు గా బిక్కిన విశ్వేశ్వరరావు అభినందించిన బిజెపి శ్రేణులు





ఏలేశ్వరం,( జనం రిపోర్టర్ ): భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా బిక్కిన విశ్వేశ్వరరావు, నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కలుసుకుని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్ తన శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్న వారిలో ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ శ్రేణులు ఘంట బాలు , సింగిలిదేవీ సత్తిరాజు,కొల్లా శ్రీనివాస్,కంద వీరాస్వామి, గున్నాబత్తుల రాజబాబు,ఇంటి బాబూరావు,మళ్ళ మురళీ , ఉషా రాణీ తదితరులు వున్నారు.

# సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సింగరేణి (వృత్తి శిక్షణ కేంద్రం) ట్రైనింగ్ సెంటర్ గోదావరిఖని లో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహనసదస్సు....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 22. ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలోఎక్కువ గా మోసపోతున్న డిజిటల్ అరెస్ట్, జంప్డ్ డిపాజిట్ డబ్బు, కాస్టాప్ వినియోగదారులకు ఖర్చులను నిర్వహించడంలో సహాయపడే ఒక వేదిక, ఇది డెకాథ్లాన్ వద్ద జరిగే కొనుగోళ్లకు చెల్లింపుగా బిట్కాయిని వారిని అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం.ంకొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు బాధితులు వుంటున్నారు. దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ అవగాహనా కార్యక్రమం లో భాగంగా డిజి షికా గోయల్ , రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి బుధవారం గోదావరిఖని సింగరేణి వృత్తి శిక్షణ కేంద్రం ట్రైనింగ్ సెంటర్ లో డిజిటల్ అరెస్టు, సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ంసైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన, సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది, ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి



వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరు అని వివరించి, ఒకవేళ అలాంటి డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే వాటికి ఎలా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు వారికి వివరించడం జరిగింది. అంతే కాకుండా : సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాల గురించి వారు తెలుసుకున్నది వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలి అని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా ద్వారా ఫిర్యాదు చేయాలని వారికి కి సూచించారు. ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి, తెలియని సంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి, అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు. క్రెడిట్/డెబిట్ కార్డ్ నంబర్లు, పాస్వర్డ్లు, ఓటీపి మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులకు మాయ మాటలు చెప్తారు ఎవ్వరికి చెప్పకూడదు.సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్ను అందజేస్తాడు, ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారు.సైబర్ నేరగాళ్ళు స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారు. బ్యాంకులు, సంస్థలు, ఆధార్, పేటీమ్ మొదలైన వాటి నుండి కాల్ చేస్తున్నాం అని ఓ టీ పి లు, పాస్వర్డ్లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగుతారు, సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు గుర్తుంచుకొండి. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవు.కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారు. తమ పిల్లలు కుటుంబ సభ్యుల వివరాలను, ఫొటోలను పేస్ బుక్ లో పెడుతుంటారు. ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారు.మీకు తెలియకపోతే ఆన్లైన్లో షాపింగ్ చేయడం మానుకోండి తెలిసిన, నమ్మదగిన వెబ్సైట్లను మాత్రమే సందర్శించండి.తెలియని వెబ్ సైట్ ల నుండి డౌన్లోడ్ చేయడం, లేదా తెలియని వెబ్ సైట్ నుండి లింక్ లను ఓపెన్ చేయడం మానుకోండి.ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోండి. సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి, ప్రైవేట్, వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్గా ఆన్లైన్లో భాగస్వామ్యం చేయవద్దు.ఫోన్ నంబర్బీ పుట్టిన రోజు , చిరునామా మొదలైనవి.మీరు మీ కంప్యూటర్ను ఉపయోగించనప్పుడు దాన్ని లాగ్ అవుట్ చేయాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీ మొబైల్ని యాక్సెస్ చేయడానికి ఎల్లప్పుడూ లాక్, పిన్, పాస్వర్డ్, వే లిముద్రను కలిగి ఉండండి.ఏవైనా సందేహాలు ఉంటే, మీ ఆన్లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి మరియు సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వండి. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, డీఎస్పీ యం.వెంకటరమణ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రైనింగ్ సెంటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ):అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. 2వ రోజు ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6,7,8,9,10,11,12,13,14,15వ వార్డులలో వార్డు సభలు నిర్వహించగా... 8వ వార్డు మద్గుల్ చిట్టెంపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారి తో కలిసి స్థానిక వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన గ్రామస్తులకు సంక్షేమ పథకాల



అమలుపై అవగాహన కల్పిస్తూ... వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు. అర్హులు అయినప్పటికీ లిస్టులో పేరు రాని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని వారికి కూడా పథకాలు అందిలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు గోపాల్, పరిగి సంతోష, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు, కమిషనర్ జాకీర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి లో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు లో పాల్గొన్న కొండాపూర్ డిటిసి సదానందం గారు



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల(జనం రిపోర్టర్ ):శంకర్పల్లి లో ప్రజలకు రోడ్డు ఆగాన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రోడ్డుపైన వెహికల్ నడుపుతున్నప్పుడు ఎలిమెంట్ కచ్చితంగా ధరించాలని బైకు పైన ఇద్దరి కన్నా ఎక్కువ మంది కూర్చొని



వెళ్లకూడదని చెప్పారు ఎలుమెంటు లేకుండా వెహికల్ నడిపినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదాలు జరిగినప్పుడు మధ్యతరగతి కుటుంబంలో అనుకోని సంఘటన జరిగినట్లయితే అట్టి కుటుంబ సభ్యులు రోడ్డు పాలు అవుతున్నారు ఆ



విధముగా జరగకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్ళేటప్పుడు ఎలిమెంట్ ధరించి వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి పోలీసులు ట్రాఫిక్ పోలీస్ వారు శంకర్పల్లి స్కూల్ విద్యార్థులు మరియు టీచర్లు మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ గారు పాల్గొన్నారు

## అమరచింతలో పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అమరచింత పర్యటనకు వచ్చిన సందర్భంగా పిడిఎస్ యు నాయకులు ఆయనను కలిశారు. మండలంలో అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు పాలిటెక్నిక్, జూనియర్ డిగ్రీ కళాశాలలు లేక పై చదువుల కోసం ఆత్మకూరు, వనపర్తి, గద్వాల పట్టణాలకు వెళ్తున్నారని విద్యార్థుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని అమరచింతకు పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల ,డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు.

## కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

### వేసవిలో ప్రజలకు నీటియొద్దని కలగదని అధికారులకు ఆదేశం. సంక్షేమ పథకాల అమలుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి



వరంగల్ (జనం రిపోర్టర్ ): నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశానికి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలిగించద్దని అధికారులను ఆదేశించడంతోపాటు ప్రభుత్వ పథకాలను అమలు పరచడంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు అమృత్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణంలో ప్రతి వీధికి పైపులైన్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడంతోపాటు పట్టణంలో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా అధికారులు డ్రైనేజీ కల్వర్టు సిసి రోడ్ల పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కమిషనర్ జొన్న ఆర్డీవో ఉమాదేవి చైర్ పర్సన్, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్షా కమిటీలు ఏర్పాటు



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ):: 25 ఈగల్ వాహనాలు ప్రారంభించిన హెూంమంత్రి అనిత,పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన హెూంమంత్రి



అనిత,28 సురక్షా కమిటీలు ప్రారంభించిన మంత్రి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.తంగిరాల సౌమ్య ఏపీ విప్, నందిగామ ఎమ్మెల్యే కామెంట్స్: పోలీసింగ్‌ని బలోపేతం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమం



రాష్ట్రానికి ఆదర్శం కావాలి గత ఐదేళ్లు వైసిపి హాయంలో ఏపీ అభివృద్ధిలో సున్నా.. క్రైమ్ రేట్ లో మొదటి స్థానంలో ఉందికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు వ్యవస్థలన్నిటిని గాడిలో పెట్టి క్రైమ్ రేటు తగ్గించారు పోలీసింగ్‌లో ప్రజలను భాగస్వాములను చేస్తూ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు రూపొందించిన సీపీ కు ప్రత్యేకంగా అభినందనలు.

# నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
### జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల
### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు.నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నారు. రిజర్వాయర్ ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు.నారాయణపూర్ లో నాలుగు ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వివరించారు.రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



వివరించారు.ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు గతంలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిగణలోకి తీసుకున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అర్హులుగా ఉన్న వారి పేరు గ్రామసభలో లేకపోతే అక్కడే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొత్తూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు. %ళ8:48ౌవీ, 1/22/2025ి% ం91 99494 45066: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతు....

మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కార్డు అందుతుందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఈనెల 26న మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.



### జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మెట్ట ప్రాంతంగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలో జల యజ్ఞంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ జలాశయానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. 90 శాతం పనులు కూడా పూర్తి చేసిందని అన్నారు. మిగిలిన 10 శాతం పనులను గత సర్కారు పట్టించుకోలేదని అన్నారు. నారాయణపూర్ జలాశయం పనులన్నీ పూర్తి చేస్తామని, మిగిలిన ఆయకట్టుకు కూడా నిరందిస్తామని

## 30 పడకల ఆసుపత్రి మంజూరు కోసం మంత్రి హామీ



అమరచింత నర్వ వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ): నర్వ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి కోసం కృషి చేస్తానని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. బుధవారం ఆయన నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి ఎంత తిరిగి పరిశీలించారు ఆస్పత్రిలో సౌకర్యాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు 30 పడకల ఆసుపత్రిని



నిర్మించాలని మంత్రిని కోరగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఆస్పత్రిలో రోగులకు సంబంధించి అన్నిరకాల సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని సంభందిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం నర్వ మండల కేంద్రంలో 30పడకలతొ నూతన ఆస్పత్రి కేటాయించాలని మంత్రిని గౌరవ ఎమ్మెల్యే కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెం లో యధేచ్చగా అక్రమ మట్టి తవ్వకాలు




మొగల్తూరు(జనం రిపోర్టర్ ):: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మట్టి మాఫియా చేలరేగిపోతుంది.రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని అక్రమంగా లారీలలో తరలించడం తో రహదారులు పై మట్టి పడడం తో వాహనదారులు ఇబ్బంది పెడుతున్నారు . మట్టి అక్రమ రవాణా పై సంబంధిత అధికారులు అటు వైపు కన్నీతైన చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు.సంబంధిత అధికారులకు భారీగా ముడుపులు చెల్లించడం వల్లే అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ మట్టి తవ్వకాల పై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని సమీప రైతులు కోరుతున్నారు.

## ఏపీలో బీజేపీ పగ్గాలపై దగ్గుబాటి పురందేశ్వరి స్పందన ఇదే !



ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీకి అధ్యక్షురాలిగా ఉన్నఆమెకు పోటీగా మరికొందరు సిద్ధంగా ఉండడంతో మరోసారి ఆ పదవిపై ఆమె స్పందించారు. ఏపీలో బీజేపీ పగ్గాలపై దగ్గుబాటి పురందేశ్వరి స్పందన ఇదే !అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీకి అధ్యక్షురాలిగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికి పోటీగా మరికొందరు సిద్ధంగా ఉండడంతో మరోసారి ఆ పదవిపై ఆమె స్పందించారు.ఏడాదిన్నర కాలంగా ఏపీలో బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేస్తున్న ఆమెకు పోటీగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి , విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి , ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథితో పాటు మరికొందరు ఉన్నారు.ఇటీవల జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసినా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ మరోసారి అధ్యక్ష పదవిపై స్పందించారు. అధిష్టానానికి నాపై నమ్మకం ఉంది. ఏ పదవిచ్చినా నేను తీసుకుంటా. ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసులో ఎందరైనా ఉండవచ్చు. తప్పులేదు. ఈ విషయంలో కేంద్ర నాయకత్వం టీంను ఏర్పాటు చేసి అధ్యక్షుని పేరును ఖరారు చేస్తుందని అన్నారు.గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ మెజారిటీ సాధించడంలో పురందేశ్వరి కీలక పాత్రను పోషించారు. అటు బీజేపీ అధిష్టానాన్ని, ఇటు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లతో ఘన విజయాన్ని సాధించింది.వైసీపీ కేవలం 11 స్థానాలతోనే సరిపెట్టుకుంది. టీడీపీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. జనసేన 21కి 21 స్థానాలు సొంతం చేసుకుంది . ఇక బీజేపీ మొత్తం 10 చోట్ల పోటీ చేయగా 8 సీట్లలో గెలుపొందింది. ఇక 25 పార్లమెంట్ స్థానాలకు గాను కూటమి 21 స్థానాను కైవసం చేసుకుంది. పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com